విశాలాంధ్ర కృష్ణా జిల్లా

పంట కాలువలకు జలకళ

విశాలాంధ్ర-కూచిపూడి: ఈనెల 10న కృష్ణా డెల్టాకు పట్టిసీమ ఎత్తిపోతల పథకానికి చెందిన 17 పంపుల ద్వారా వస్తున్న 6,500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయటంతో భీమనది చానల్ నీరుతో నిండింది. దీనికి తోడు వర్షాలు కురుస్తుండటంతో పంట కాలవలకు మరింత నీరు చేరి జలకళగా మారాయి. వీరంకి.సెక్షన్.పరిధిలోని పమిడిముక్కల, మొవ్వ, ఘంటసాల మండలాలను తాకుతూ జిలకర గండి వరకు జీలగలగండిదగ్గర టైలాండ్ ఏరియాకు చేరే నీరుతో సుమారు 23 వేల ఎకరాలలో వరి పైరు సాగు చేస్తారు. జూలై రెండవ వారంలో నీరు రావడంతో రైతులు ఉరుకుల పరుగుల మీదవరి పనులకు సన్నాహాలు చేసుకుంటున్నారు. అదే విధంగా వరి నారుమడులు సైతం మాటలకు సిద్ధంగా ఉండటంతో పొలాలు తడుపుకోవటంలో నిమగ్నమైనారు ఇదిలా ఉండగా అయ్యంకి, పెదసనగల్లు కాజ, అవురుపూడి, పాలంకిపాడు, భట్లపెనుమర్రు, మొవ్వ, నరసం పాలెం తదితర గ్రామాలలో వెద పద్ధతిన సాగవుతున్న వరిపైరుకు కాలవనీరును సరఫరా చేసుకునే ప్రయత్నానికి రైతులు సన్నధమవుతున్నారు.

డీసీజీ టీకాలు ముమ్మరం

విశాలాంధ్ర-కూచిపూడి: వైద్య శాఖ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని టీ.బి.(క్షయ) వ్యాధిరాకుండా ముందు జాగ్రత్తగా నిర్వహిస్తున్న డీసీజీ టీకాలు వేయడంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ముమ్మరం చేశారు. అయితే ప్రజలలో ఈ టీకా వేయించుకోవడం పట్ల స్పందన కొరవడటం, ఆసక్తికనపరచక పోవడంతో సిబ్బంది బతిమాలి వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మూడు నెలల పాటు నిర్వహించే ఈ టీకాల కార్యక్రమం ఈ ఏడాది మే 16 వ తారీఖున ప్రారంభించారు. అప్పట్లో ప్రతి గురువారం వేసే సిబ్బంది ప్రస్తుతం సోమ మంగళ, గురు శుక్రవారాల్లో కూడా వేస్తూ లక్ష్యాన్ని పూర్తి అయ్యేందుకు సిద్ధమైనారు. దీనిలో భాగంగానే మొవ్వ పిహెచ్ సి పరిధిలో మొవ్వ-1 సచివాలయంలోని 18 సంవత్సరాలు పైబడిన వ్యక్తులకు, టీ.బీ వ్యాధి సోకిన రోగులతో కాంట్రాక్టు లో ఉండే వ్యక్తులకు సైతం వేసే పనిలో ఉన్నామని సచివాలయ ఏఎన్ఎం మెండు జ్యోతి తెలిపారు. ఆమె సోమవారం 15మందికి పైగా ఈ టీకాలను వేశారు. ఈ డి.సి.జి. ఆశా వర్కర్లు టీకా కార్యక్రమాలకు ఆశా వర్కర్లు రేణుక, ఏం సువార్తరాణి సహకరించారు.

విద్యుత్ వినియోగదారులపై దాడులు

విశాలాంధ్ర - కృత్తివెన్ను: విద్యుత్ వినియోగదారులపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి ఏడు లక్షల రూపాయలు జరిమానాలు విధించినట్లు డిఇ సిహెచ్ ఆర్కే మాణిక్యాలరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అధికారులు బృందాలుగా ఏర్పడి మండలంలో వివిధ గ్రామాల్లో వాణిజ్య సముదాయాలు, ఆక్వా చెరువుల పైన తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. అదనపు విద్యుత్తులోడు వినియోగిస్తున్న వినియోగదారులకు జరిమానా విధించినట్లు తెలిపారు. అదనపు లోడుకు సంబంధించి 7 లక్షల 22 వేల అరవై రూపాయలు జరిమానా విధించినట్లుగా వివరించారు. ఈ తనిఖీలలో కృత్తివెన్ను ఎఇ రవికుమార్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక చైతన్యాన్ని ప్రభోధించిన పాపయ్య శాస్త్రి

విశాలాంధ్ర - గుడివాడ : సమాజ హితాన్ని కాంక్షించి చైతన్య రేఖలను ప్రోత్సహించే విధంగా కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి రచనలు ఉన్నాయని డాక్టర్ వెలివోలు నాగరాజ్యలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి భారతీ సమితి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో డా॥ నాగరాజ్యలక్ష్మి, భారతీ సమితి అధ్యక్షకార్యదర్శులు డి.ఆర్.బి ప్రసాద్, మోకా మాధవరావులు కరుణశ్రీ రసార్ద్ర హృదయం అనే అంశంపై మాట్లాడుతూ జాతీయ భావాలు, నైతిక విలువలు కరుణశ్రీ రచనల్లో తొణికిసలాడాయన్నారు. అనతరం నాగరాజ్యాలక్ష్మిని సత్కరించారు. కృష్ణాజిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగ అధ్యక్షురాలు పోకూరి రాజేశ్వరి, మాజీ ప్రిన్సిపల్ ఎమ్.వి.జి ఆంజనేయులు, సభ్యులు గాదె మోహన్ బాబు, కె.ఎస్ అప్పారావు, డాక్టర్ బందారు శ్యామ్‌కుమార్, జన్ను చిరంజీవిరావు, అవిర్నేని వెంకటేశ్వరరావు, చోడవరపు రూప, దుగ్గిరాల ఆనందమోహనబోస్, కోగంటి గాంధీబాబు, వంగా శ్రీనివాస్, ఎంఎస్‌వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో సమస్యలు పరిష్కరించాలి: కలెక్టర్

విశాలంధ్ర-గన్నవరం: ప్రజల సమస్యలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. సోమవారం గన్నవరం మండలం చిన్న అవుటుపల్లి గ్రామంలోని ఎస్ఎం కళ్యాణ మండపంలో శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి గన్నవరం నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీలను నమోదు చేసేందుకు మండలాల వారీగా ప్రత్యేకంగా 18 కౌంటర్లను ఏర్పాటు చేశారు. అర్జీలు ఇచ్చేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని గన్నవరం, బాపులపాడు, ఉంగటూరు మండలాల్లోని ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని వస్తుంటారని వారి పట్ల తగినంత శ్రద్ధ చూపి వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. అర్జీలలో ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, భూ సమస్యలు ఉంటున్నాయన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్‌తో కలిసి మీ కోసం కార్యక్రమం నిర్వహించామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో అశోక్ లేలాండ్ వారి యూనిట్ను నెలకొల్పుటకు సంసిద్ధత వ్యక్తం చేశారని వచ్చే నెలలో మంత్రి లోకేష్‌తో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే జీడిమెట్ల నుండి 30 మంది పారిశ్రామి కవేత్తలతో సంప్రదింపులు జరుపుతున్నామని, వారు కూడా మల్లవల్లిలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఈ పరిశ్రమల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తార న్నారు. విమానాశ్రయానికి ఎదురుగా మల్టీ నేషనల్ కంపెనీలు రప్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో నియోజకవర్గంలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే మూల్పూరి బాలకృష్ణ, దాసరి బాలవర్ధన్ రావు, గుడివాడ ఆర్‌డిఓ పి.పద్మావతి, డి.ఎస్.పి జయసూర్య, ఐసిడిఎస్‌సిడి పి వెంకటలక్ష్మి, సర్పంచి బడుగు బాలమ్మ, తహశీల్దార్లు పవన్ కుమార్, సుబ్బారావు ఎంపీడీవో సత్య కుమార్ పాల్గొన్నారు.

సమస్యలకు నాణ్యమైన పరిష్కారం: జేసీ

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : అర్జీదారులు విన్నవించిన వివిధ సమస్యలకు సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం జాయింట్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డీఆర్ఓ కె.చంద్రశేఖరరావు, బందరు ఆర్డీఓ ఎం.వాణిలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లా డుతూ అర్జీదారుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిర్ణీత సమయానికి పరిష్కారం చూపాలన్నారు. నిర్లక్ష్యంతో అర్జీలను పెండింగ్‌లో ఉంచరాదని సూచించారు. ఆము దాలపల్లి గ్రామ పంచాయితీ మద్దేటిపల్లి గ్రామంలోని ప్రభుత్వ లేఔట్ లో కొందరు అక్రమంగా స్థలం పొంది పక్కా గృహ నిర్మాణాలు చేపట్టకుండా బిల్లులు పొందారని, నిధులను మంజూరు చేసిన హౌసింగ్, రెవెన్యూ అధికారు లపై చర్యలు తీసుకోవాలి మోది గ్రామానికి చెందిన పల్లికొండ వెంకటేశ్వరావు ఫిర్యాదు చేశారు. గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో సర్వే నెం.307 3లో 0.10 సెంట్ల భూమి తన హక్కులో ఉండి, అడంగల్ ఆర్ఓఆర్‌లు ఉన్న భూమి మచిలీపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రభుత్వ భూమిగా నమోదైందని, నిబం ధనలు తొలగించి రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం కల్పించాలని అల్లు సరేష్ విజ్ఞప్తి చేస్తూ అర్జీ ఇచ్చారు. నాగాయలంక మండలం పరచివర గ్రామంలోని ఆక్వాసాగు విద్యుత్ సర్వీస్ పాటు మీటరు కూడా తొలగించారని కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా తొలగించారని, ఆ సర్వీసును పునరుద్ధరించాలని బాపట్లజిల్లాకు చెందిన మార్పు దీనమ్మ కోరారు. హంసలదీవి ప్రాంతంలో అన్నే వెంకట శివయ్యకు స్వాతంత్రసమరయోధుల కోటాలో ఐదు ఎకరాల భూమిని మంజూరుచేసిందని అందుకు సంబందించిన పట్టా నకళ్లు ఇప్పించాలని అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈఓ ఆనంద్ కుమార్, డ్వామా పిడి జీవి. సూర్యన్నారాయణ, డిపిఓ,డిఆర్డిఎ పిడి. నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, డిఐసి జిఎం. వెంకటరావు, జిల్లా ఉద్యానఅధికారిణి జె.జ్యోతి, జిల్లా విద్యాశాఖ అధికారిణి తాహెరా సుల్తానా, డిఎం అండ్ హెచ్ఓ డా. గీతాబాయి, డీఎస్ఓ పార్వతి, ఐసిడిఎస్ పిడి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారిణి ఎన్.పద్మావతి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పోలీసుల పనితీరు భేష్: ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: మచిలీపట్నం సర్వజన ఆస్పత్రిలో బేబీ కిడ్నాప్ కేసును ఫిర్యాదు అందుకున్న ఐదుగంటల్లోనే చేధించడం పోలీసుశాఖ పనితీరుకు నిదర్శనమని కృష్ణాజిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి అన్నారు. సోమ వారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం సర్కిల్ పేట వడ్డెర కులానికి చెందిన తమ్మిశెట్టి లక్ష్మి,లేట్ గురవయ్య, పిల్లలతో యాచకవృత్తి చేయించాలనే ఆలోచనతో, ఈ నెల 13వ తేదీ అర్ధరాత్రి సమయంలో మచిలీపట్నం సర్వజన ఆస్పత్రిలో మగశిశువును కిడ్నాప్ చేసిందని అన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే బందరు డి.ఎస్.పి అబ్దుల్ సుభాన్ పర్యవేక్షణలో ప్రత్యేక బృంధాలు గాలింపు చర్యలు జరిపి ముద్దాయిని చాకచక్యంగా పట్టుకున్నారన్నారు. 14వ తేదీన సదరు మహిళను మచిలీపట్నం కోర్టులో హాజరుపరచగా కోర్టు ఆమెకు రిమాండ్ విధించిందని చెప్పారు.
ఈకేసు చేధించడంలో కీలకపాత్ర పోషించిన బందరు డీఎస్పీ అబ్దుల్ సుభాన్ పర్యవేక్షణలో మచిలీపట్నం రూరల్ సీఐ సోమేశ్వరరావు, రూరల్ ఎస్సై వీరప్రసాద్, హెడ్ కానిస్టేబుల్స్ కె.విశ్రీనివాసరావు, ఎండి ఆరిఫ్ భాష, కానిస్టేబుల్స్ సిహెచ్ బాలాజీ, డి.పూర్ణకృష్ణ, ఏ సిహెచ్ రేణుకాబాబులకు రివార్డులు అందజేశారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు పుప్పాల శ్రీనివాసరావు, పిల్లా సుధాకర్, ఎర్రంశెట్టి పూర్ణ మహేష్ లపై దుండగులు చేసిన దాడిని ఖండిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టంను అమలు చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, బత్తుల వెంకటరామయ్య, కరణం నరసింహ రావు,పసుపులేటి సత్య శ్రీనివాసరావు,కృష్ణ య్య, ఆంజనేయులు, శ్రీనివాసరావు, పూల నాగరాజు, దాసరి నాగేశ్వరావు, కరిసే రత్న బాబు, శ్రీనివాసవి, శేషకుమారి, అమ్ములు తదిత రులు పాల్గొన్నారు...

నియోజవర్గంలో జోరుగా వానలు

విశాలాంధ్ర - గుడివాడ : ఈనెల 18 వరకు ఏపీలో జోరు వానలు కురుస్తాయని వాతవరణ శాఖ అధికారులు తెలిపారు. సోమవారం గుడివాడ నియోజవర్గంలో జోరున వర్షాలు పడుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నైరుతి రుతుపవనాల కారణంగా ఇప్పటికే గుడివాడ నియోజవర్గంలో జోరు వానలు కురుస్తున్నాయి. ఈ వర్షాం ఐదు రోజుల పాటు తెలుగురాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించింది. వాతావరణశాఖ రాష్ట్రంలో అల్లూరి సీతరామరాజు, ఎన్టీఆర్, కృష్ణ, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

వ్యాధుల నియంత్రణకు చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గుడివాడ : ప్రధానంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పట్టణంలోని పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక పురపాలక సంఘ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడలో డెంగ్యూ బారిన పడి నా తల్లి చికిత్స పొందుతున్నారన్నారు. మరొకరు ఈ వ్యాధి బారిన పడకుండ అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, డ్రైనేజీల సక్రమ నిర్వహణకు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. వ్యాధులకు కారణమయ్యే దోమలు, క్రిములను నిర్మూలించేలా మలాతీన్, యం.యల్ అయిల్, బైటెక్స్, తిమోఫాస్ మందులను అవసరమైన మోతాదులో సిద్ధం చేయలన్నారు. పట్టణంలోని ప్రతి రోడ్డులో దోమల నియంత్రణకు స్ప్రేయింగ్, ఫాగింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రతకు మున్సిపల్ సిబ్బంది చేస్తున్న కృషిలో ప్రజలు కూడా భాగస్వాములై తమ వంతు సహకారం అందించాలన్నారు. టిడ్కో జగనన్న కాలనీలలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి 30 మంది కార్మికులను నియమించేలా.... పురపాల శాఖకు ప్రతిపాదనలు పంపామని, త్వరలో అనుమతులు వస్తాయన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారావు, డి.ఈ ప్రవీణ్, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, ఏఈలు, సానిటేషన్ ఇన్స్పెక్టర్లు, పాల్గొన్నారు.

గోదావరి నీటికి హారతులిచ్చి, పూజలు చేసిన ఎమ్మెల్యే

స్థానిక పామర్రు రోడ్డులోని గుడివాడ ఛానల్ (పెద్ద కాలువ)లో పట్టిసీమ నీటికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హారతులు ఇచ్చి శాస్త్రోక్త పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబు ముందుచూపు విజన్‌కు పట్టిసీమ నిదర్శనమైతే, జగన్ అరాచక పాలనకు అమరావతిలోని పరిస్థితులు ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తుందన్నారు. గుడివాడ ప్రాంత తాగు, సాగునీటి అవసరాల కోసం 4వందల క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన సీఎం చంద్రబాబుకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ప్రజలకు ప్రస్తుతం రోజు విడిచి రోజు తాగునీరు అందిస్తున్నామని, మరో మూడు రోజుల్లో ప్రతిరోజు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఇరిగేషన్ డిఈ. భరత్, ఏఈ అరుణ్, టిడిపి నాయకులు గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, గోకవరపు సునీల్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు ఇంటింటీ సర్వే

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జూలై 18వ తేదీనుంచి ఆగస్టు 2వ తేదీ వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహిస్తారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. గీతాబాయి మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో కుష్టు వ్యాదిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంలో భాగంగా మొత్తం 1403 టీములు ఇంటింటి సర్వే నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని వ్యాధి లక్షణాలు ఉన్నాయా లేవా అని పరిశీలిస్తారన్నారు. సూపర్‌వైజర్లుగా పీహెచ్‌సీ సిబ్బందిని నియమించారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి డా. వెంకటరావు మాట్లాడుతూ ఈ సర్వేలో అనుమానంగా ఉన్న వారిని గుర్తించి వైద్య అధికారులు పరిశీలించి వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే మల్టీ డ్రగ్ తెరఫీ మందులు అందజేస్తారన్నారు. కుష్టు వ్యాదికి సంబందించిన మందులు ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా లభిస్తాయన్నారు. వ్యాధి లక్షణాలను గుర్తించేందుకు ఆరోగ్య సిబ్బందికి టీములకు సర్వేలో ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రాథమిక దశలోనే ఈ వ్యాది లక్షణాలను గుర్తించి చికిత్స ఇప్పించగలిగితే అంగవైకల్యం నివారించవచ్చన్నారు. ఇందులో భాగంగా కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం డిస్ట్రిక్ట్ కో ఆర్డినేషన్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, బందరు ఆర్డీఓ ఎం.వాణి, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారిణి డా. గీతాబాయి, జిల్లా లెప్రసి ఎయిడ్స్, టి.బి. శాఖ అధికారి డా. అంబటి వెంకటరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, డిపిఎంఓలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో అవకతవకలు
వాస్తవం కాదా..?: టీడీపీ

విశాలాంధ్ర-పెడన : పట్టణ మున్సిపాలిటీలో జరిగే అవకతవకలు వాస్తవం కాదా అని టీడీపీ శ్రేణులు ఘాటుగా విమర్శించారు. ఆదివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. పెడనమున్సిపాలిటీలో ఉన్న పాలకులు ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడంలో ఘోరంగా విఫలం అవడంతో నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పురపాలక శాఖ అధికారులతో మార్కెట్ యార్డ్‌లో రివ్యూ సమావేశం నిర్వహించారు. పారిశుద్ధ్యం, మెప్మా,, టౌన్, ప్లానింగ్ విభాగాలలో అనేక విషయాలు వెలుగు లోకి రావడంతో అధికారులను అడిగితే అది బెదిరించడమా ఇది ఎంతవరకు సమంజసం అని ఘాటుగా స్పందించారు. ఈ సమావేశంలో కమ్మగంటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల విషయంలో అనేక అవకతవకలు జరిగాయని అవన్నీ వెలుగులోకి రావడంతో బొడ్డు వేణుగోపాలరావు జోగి రమేష్‌తో అంటకాగారని కటకం ప్రసాద్ చేసిన ఆరోపణపై ఆయన తీవ్రంగా ఖండించారు. 19వ టిడిపి ఇన్చార్జ్ పరసా జితేంద్ర మాట్లాడుతూ మెప్మా విభాగంలో విధులు నిర్వహిస్తున్న టీఎంసి భోగేశ్వరరావుపై అనేక ఫిర్యాదులు రావడంతో ప్రతి డ్వాక్రా గ్రూపు మహిళ రూపాయి రూపాయి పోగు చేసుకుని మహిళా సమైక్యలో దాచుకుంటే రెండు లక్షల రూపాయలు బయట వ్యక్తులకు ఎలా ఇచ్చారని టీఎంసీ భోగేశ్వరరావుని అడిగితే అది బెదిరించడం ఎలా అవుతుందని అన్నారు. వైసిపి నాయకులు అభివృద్ధి చేశారు అంట వారు చేసిన అభివృద్ధి ఏమిటంటే పేకాట, గంజాయి, ఇసుక దందా ఇవన్నీ అభివృద్ధి చేసిన ఘనత వైసీపీకి నాయకులు దేనని ఆయన ఎద్దేవా చేశారు. వైసిపి కౌన్సిలర్లు గత మున్సిపల్ ఎలక్షన్ లో అఫిడవిట్ పత్రాలు దాఖలు చేసిన సమయంలో ఎవరెవరికి ఎన్ని ఆస్తులు ఉన్నాయి ఆరోజు ఉన్న ఆస్తులకు ఈరోజు ఉన్న ఆస్తులకు బహిరంగ చర్చకు సిద్ధమేనా అని ప్రశ్నించారు. టిడిపి ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్ మాట్లాడుతూ బొడ్డు వేణుగోపాలరావు, 10 సంవత్సరాల చైర్పర్సన్ పాలనలో పెడన పట్టణాన్ని ఎంతోగానో అభివృద్ధి చేశారని పెంకి టింట్లో ఉన్న పురపాలక సంఘానికి ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి నూతన భవనం కట్టి ఎంతగానో అభివృద్ధి చేశారని, 5.మున్సిపల్ కాంప్లెక్స్ లు ఏర్పాటుచేసి మున్సిపాలిటీకి ఆదాయం చేకూర్చాలని, పారిశుధ్యం పై మంచినీటి సౌకర్యం పై ప్రత్యేక ప్రత్యేకంగా దృష్టి పెట్టారని అన్నారు. వైసిపి నాయకులు బొడ్డు వేణుగోపాలరావు పై చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని ఆయనఅన్నారు..టిడిపి సీనియర్ నాయకుడు దాదా మాట్లాడుతూ వైసిపి నాయకులు అధికారులు బెదిరించారని అంటున్నారు బంద్ విషయంలో హై స్కూల్ హెచ్ఎం ని మూడు గంటలసేపు నిలబెట్టించి బెదిరించి టిడిపి నాయకుల పై కేసులు పెట్టించ లేదా అని ఆయన అన్నారు. రాష్ట్ర మైనార్టీ నాయకుడు గుజరాల్ మాట్లాడుతూ రివ్యూ మీటింగ్ లో వైసిపి నాయకులు అధికారులను బెదిరించారని అంటున్నారు గత ఐదు సంవత్సరాల కాలంలో జగన్మోహన్ రెడ్డి బెదిరించారు తప్పుడు కేసులు పెట్టించారు ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేశారు అని అన్నారు. మా పార్టీ మీద, మా నాయకుడు బొడ్డు వేణుగోపాలరావు పై వైసిపి నాయకులు చేసిన ఆరోపణలను ఆయన దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో, వెలికట్ల ప్రసాద్, బూసం. ఆనందరావు, కుర్షిద్ బేగం, బాబులాల్, జనసేన నాయకుడు ఎండి షఫీ తదితరులు పాల్గొన్నారు

మహిళల భద్రతకు ప్రాధాన్యం: సునీత

విశాలాంధ్ర - మోపిదేవి: రాష్ట్రంలో మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధా న్యత ఇస్తోందని టీడీపీ రాష్ట్ర డ్వాక్రా, అంగన్వాడీ సాధికార సమితి అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. సోమవారం ప్రముఖ పుణ్యక్షత్రం మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోం మంత్రి వంగలపూడి అనిత రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్, శాంతి భద్రతలు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నా రని తెలిపారు. వైసీపీ పాలనలో గంజాయి, మద్యం విపరీతంగా పెరిగిపోయి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగి మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరిగాయన్నారు. తమ ప్రభుత్వంలో హోంమంత్రి అనిత ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా గంజాయి నిర్మూలనలో గట్టి చర్యలు చేపట్టారన్నారు. జగన్ పాలనలో ముఖ్యమంత్రి మొదలుకుని ఆ పార్టీ నాయకులు సాగించిన దందాలు, భూ ఆక్రమణలు మొత్తం బయటకు వస్తున్నాయన్నారు. వాటన్నింటిపై తగిన చర్యలు ఉంటాయన్నారు. వైసీపీ పాలన వైఫల్యంతో వ్యవస్థలన్నీ ధ్వంసమై అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రంలో తాజా సార్వత్రిక ఎన్నికలలో అన్ని వర్గాల ప్రజల అపూ ర్వ మద్దతుతో ఘన విజయం సాధించిన కూట మి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తోందన్నారు. సంక్షోభం నుంచి అవకాశాలు వెతుక్కుని రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసే చంద్రబాబు నాయకత్వంలో అమరావతి నిర్మాణం పునః ప్రారంభమైందన్నారు. చరిత్రలో మొదటిసారి రాష్ట్రంలోని లక్షా 10 వేల మంది అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు ఒకటో తేదీ వేతనాలు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మోపిదేవి మండల అధ్యక్షులు నడకుదుటి జనార్దనరావు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి, నందిగం శంకర్, కనకయ్య, కటారి సత్యనారాయణ, కిరణ్, బళ్ళ సీతారాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

హైర్ బస్సులు విజయవాడ డిపోకు బదలాయింపునకు నిరసనగా ధర్నా

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : స్థానిక ఆర్టీసీ డిపోలోని హైర్ బస్సులను వేరే డిపోలకు బదిలీ చేయటాన్ని మరియు డిపోలోని సర్వీసుల డ్యూటీలను మార్పులు చేసి సిబ్బందిని తగ్గించే విధంగా మేనేజ్మెంట్ చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని కోరుతూ జగ్గయ్యపేట డిపోలోని ఉద్యోగ సంఘాలు ఎంప్లాయిస్ యూనియన్ మరియు నేషనల్ మజ్దూర్ యూనియన్ కలిసి జేఏసీగా ఏర్పడి డిపో గేట్ ఎదుట ధర్నా చేసారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఆనంద్, రీజనల్ నాయకులు హిమామ్, ఎస్. ఎమ్. యు. కార్యదర్శి జి భాస్కరరావు అధ్యక్షులు వి.ఆర్. బాబు మరియు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

పరిష్కార వేదికకు ఒకే ఒక్క అప్లికేషన్ దాఖలు

విశాలాంధ్ర- కూచిపూడి: మొవ్వ మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహిం చిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్ర మంలో ఒకే ఒక్క అప్లికేషన్ వచ్చింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన తాసిల్దార్ టెలీకాన్ఫరెన్స్.లో పాల్గొనడంతో, ఆమె సూచనలతోడిప్యూటీతాసిల్దార్ కొడాలి శ్రీనివాస్ రావు మీకోసం కార్యక్రమం నిర్వహించారు. నిడుమోలు కు చెందిన అర్జునుడు భార్య బొడ్డు వెంకటేశ్వరమ్మ తాము కొనుగోలు చేసిన భూమిని విడగొట్టి తమకు కేటాయించాలని కోరుతూ దరఖాస్తుఅందజేశారు.. గత 16 సంవత్సరాల క్రితం దీనిని తమ మరిది వీర వెంకటేశ్వరరావు దగ్గర కొనుగోలు చేశామని దరఖాస్తులో పేర్కొన్నారు. అయితే ఆయన భార్య విడగొట్టి తమకు ఇవ్వడానికి అంగీకరించడం లేదని ఈ దశలో అధికారులు రికార్డులు పరిశీలించి తమ భూమిని తమకు ఇప్పించాలన్నారు.

క్వారీ ఘటనపై ఎమ్మెల్యే విచారం

విశాలాంధ్ర- నందిగామ: ఎన్టీఆర్ జిల్లాలో పరిటాల క్వారీలో ఘోర ప్రమాదం సంభవించి ముగ్గురు దుర్మరణం చెందారు. క్వారీ పైనుంచి లూజు బోల్డర్స్ పెద్ద మొత్తంలో జారి డ్రిల్లింగ్ చేస్తున్న కార్మికులపై పడటంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. దీనిపై స్పందించిన నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఒక ప్రకటనలో ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో దుర్మరణం చెందిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాగ, క్వారీ పైనుంచి లూజు బోల్డర్స్ పెద్ద మొత్తంలో జారి డ్రిల్లింగ్ వేస్తున్న కార్మికులపై పడ్డాయి. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులు దుర్మరణం చెందారన్న సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు, రెవెన్యూ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.ఈ ఘటనలో మరో కార్మికుడు అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డాడు. రాళ్ల కింద చిక్కుకున్న డోలీని సహాయ సిబ్బంది ప్రాణాలతో కాపాడింది. మృతుల లో ఏపీ వాసి దుర్గారాజ్, ఒడిశాకు చెందిన బీబీనాయక్, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రామ్‌దేవ్ భగేల్గా గుర్తించారు. ఒక మృతదేహం వెలికితీశారు. మరో రెండు మృతదేహాల కోసం కొండ శకలాలను తొలగించేందుకు వర్షంలోనూ పోలీసు, రెవెన్యూ అధికారులు సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.
ఈ ఘటనలో మరో కార్మికుడు అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డాడు. రాళ్ల కింద చిక్కుకున్న డోలీని సహాయ సిబ్బంది ప్రాణాలతో కాపాడింది. మృతులను ఏపీ వాసి దుర్గారాజ్, ఒడిశాకు చెందిన బీబీనాయక్, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రామ్‌దేవ్ భగేల్గా గుర్తించారన్నారు.

దుర్గమ్మకు ఆషాఢ సారె సమర్పణ

విశాలాంధ్ర-విజయవాడ (ఇంద్రకీలాద్రి): విజయవాడ ఇంద్రకీలాద్రి పై ఆషాఢ మాసం ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆషాఢ మహోత్సవాల్లో పాల్గొనేందుకు మహిళా భక్తులు పొటెత్తుతోన్నారు. మేళ తాళాల మధ్య దుర్గమ్మకు ఆషాఢ మాసం సారె సమర్పిస్తున్నారు ఆగస్టు 4వతేదీ వరకూ అమ్మవారికి ఆషాఢ మాసం సారెను భక్తులు అందచేస్తారు. ఈక్రమంలోనే అమ్మవారికి ఆషాఢం సారె సమర్పించడానికి భారీగా భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివస్తున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాలలోని మహిళా భక్త బృందాలు అమ్మవారికి సారె సమర్పిస్తున్నారు. సోమవారం గుడివాడ, ఉండవల్లి, గుంటూరు, నూజివీడు, ఇలా వివిధ ప్రాంతాల నుంచి 23 మహిళా భక్త బృందాలు తరలివచ్చి అమ్మవారికి సారె సమర్పించారు. సుమారు 1030 మంది మహిళాలు అమ్మవారికి సారె సమర్పించి తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. అమ్మవారికి చీర, కుంకుమ, పసుపు, గాజులు సమర్పిస్తున్నారు.

నందిగామ విద్యార్థికి కేరళలో ఉచిత విద్య

విశాలాంధ్ర- నందిగామ: నందిగామ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చావల సతీష్ కుమార్ కేరళలోని ప్రతిష్టాత్మకమైన సిరియన్ జాకో బైట్ పబ్లిక్ స్కూల్ తిరువళ్ల నందు ఉచితం గా విద్యనభ్యసించుటకు సీటు సంపాదించాడు. 2024 మే 11న జాతీయస్థాయిలో జరిగిన ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి సీటు సంపాదించాడు .రాజేష్ భారత ప్రభుత్వం చే 8వ తరగతిలో నిర్వహించబడిన ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ఇంటర్ వరకు స్కాలర్షిప్ పొందుటకు ఎంపికయ్యాడు జకోబైట్ పబ్లిక్ స్కూల్ నందు ఇంటర్ వరకు ఉచితంగా విద్య నభ్యసించుటకు ఎంపిక కావడం పట్ల, పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి పి విజయలక్ష్మి గారు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ విద్యార్థిని అభినందించారు.

పరిష్కార వేదికలో 68 ఫిర్యాదులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) లో 68 ఫిర్యాదులు అందాయి. సోమవారం ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాయలంలో పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం నిర్వహించారు. సీపీ ఎస్వీ రాజశేఖర బాబు బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 16, భార్యాభర్తలు, కుటుంబ కలహాలు11, భూ వివాదాలకు 04, వివిధ మోసాలు 20, వేధింపులకు 07, దొంగతనం 05, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలుకు, సంఘటనలకు సంబంధించినవి 05, మొత్తం68 ఫిర్యాదులును స్వీకరించారు. సంబంధిత సమస్యలపై ఫోన్ ద్వారా ఎస్‌హెచ్‌వోలతో మాట్లాడి చట్టపరిధిలో సమస్యలను పరిష్కారించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ తోపాటు డీసీపీ హరిక్రిష్ణ , అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు మండలిలో వినిపిస్తా: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనమండలిలో వినిపిస్తానని జనసేన ఎమ్మెల్సీ పి.హరి ప్రసాద్ హామీ ఇచ్చారు. జనసేన తరఫున ఎమ్మెల్సీగా ఎన్నికైన పి.హరి ప్రసాద్‌ను ఐజేయు, ఏపీడబ్ల్యూజే నాయకులు సోమవారం సాయంత్రం జనసేన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కలిసి ఆయనకు చిరు సత్కారం చేసింది. ఈ సందర్భంగా వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పి.ప్రసాద్‌కు అందజేశారు. వీటిపై స్పందించిన ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు సుపరిచితమైనవే వాటన్నిటి పరిష్కారం కోసం జనసేన పార్టీ తరఫున శాసనమండలిలో వినిపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యంగా జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు,హెల్త్ కార్డులు,ఇళ్లస్థలాలు ప్రమాదబీమా వంటి అంశాలను శాసనమండలిలో వినిపిస్తానని వివరించారు. జర్నలిస్టులు ఎదుర్కొనే సమస్యల పట్ల తమ పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా సానుకూలంగా ఉన్నారని వాటిని తప్పకుండా పరిష్కార పరిష్కారం అయ్యే దిశగా జనసేన కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.హరి ప్రసాద్‌ను కలిసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐ.వి.సుబ్బారావు,చందు జనార్ధన్ ,ఐజేయు కార్యదర్శి డి.సోమ సుందర్, ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు కంచల జయరాజ్ తదితరులు ఉన్నారు.

దుర్గమ్మా.. భక్తుల దురవస్థ చూడమ్మా!

- దుర్గా ఘాట్‌లో అధ్వాన్నంగా పారిశుధ్య చర్యలు
- దుర్వాసన వస్తోన్న మరుగుదొడ్లు
- మహిళా భక్తులు స్నానాలకు ఇక్కట్లు
- డబ్బుల వసూలుకే కాంట్రాక్టర్ పరిమితమని భక్తుల ఆగ్రహం

విశాలాంధ్ర-విజయవాడ (ఇంద్రకీలాద్రి) : అత్యంత నియమ నిష్టలతో కనకదుర్గమ్మను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు దుర్గా ఘాట్‌లో చుక్కలు చూపిస్తున్నారు. కనీసం మహిళా భక్తులు స్నానం చేసేందుకు, దుస్తులు మార్చుకునేందుకు కూడా సరైన సదుపాయాలు లేవని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరుగుదొడ్లు దుర్వాసన వస్తున్నాయి. పారిశుధ్య నిర్వహణ అధ్వాన్నంగా మారింది. దీంతో దుర్గా ఘాట్లో దుర్వాసన వెద జల్లుతోంది. భక్తులు ముక్కు మూసుకుని స్నానమాచారించాల్సిన దుస్థితి నెలకొంది. కాంట్రాక్టర్ కేవలం డబ్బుల వసూలుకే పరిమితమయ్యారని, పారిశుధ్య నిర్వహణను పట్టించుకోవడం లేదని భక్తులు మండిపడుతున్నారు. రాత్రివేళ, తెల్లవారుజామున విద్యుత్ లైట్లు కూడా వెలగడం లేదని, చీకట్లో లేదా సెల్ ఫోన్ వెలుగులో దుర్గా ఘాట్‌లో స్నానం చేయాల్సి వస్తోందని భక్తులు చెబుతున్నారు. కాంట్రాక్టర్‌కు అధికారులు, ప్రజాప్రతినిధుల అండదండలు ఉండటం వల్లే దుర్గాఘాట్ నిర్వహణను గాలికొదిలి డబ్బుల వసూలుకే పరిమితమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా దుర్గ గుడి అధికారులు స్పందించి దుర్గాఘాట్ ను పరిశుభ్రంగా ఉంచాలని, నియమ నిష్టలతో అమ్మవారి దర్శనానికి వచ్చేవారి మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

జ్వరాల నివారణకు పటిష్ట చర్యలు: సహాసిని

విశాలాంధ్ర-కొండూరు: ఏ కొండూరు తోపాటు మండలంలోని గోపాలపురం మాధవరం పాత కొండూరు గ్రామాల్లో జ్వరాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్టీఆర్ జిల్లా వైద్య అధికారి ఎం సుహాసిని అన్నారు. సోమవారం ఆమె మండలంలోని జ్వర పీడిత గ్రామాలైన ఏ కొండూరు ఎస్సీ కాలనీ పాత కొండూరు మాధవరం గ్రామాలలో వైద్య సిబ్బందితో పర్యటించి జ్వర పీడితులను పరామర్శించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్వరల నివారణకు ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించాలని అలానే నివాసాల పరిసరాలలో మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు ముఖ్యంగా దోమలు గృహాలలోని కూలర్ల లోను ఫ్రిజ్లలోను డెంగ్యూ దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని అందువల్ల ఎక్కడా నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆమె సూచించారు ఏ కొండూరులో ఎస్సీ కాలనీలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఈ ప్రాంతంలో జ్వరాలు పూర్తిగా తగ్గేవరకు వైద్య శిబిరం కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు గ్రామాలలో ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు నిర్వహిస్తామని టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ జ్వరాలకు కూడా రక్త పరీక్షలు నిర్వహించి డెంగ్యూ లక్షణాలు ఉన్నవారిని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తామని ఆమె అన్నారు ఇప్పటికే ఆయా గ్రామాల్లో జ్వర పీడితుల సర్వే నిర్వహించడం జరిగిందని ఇకముందు కూడా మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో జ్వరాల సర్వే నిర్వహించడం జరుగుతుందని ఆమె చెప్పారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కూడా జ్వరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. జిల్లా మలేరియా అధికారి డా. మధుబాబు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా కే. శ్రీనివాస్, గంపలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డా. శృతి డా స్వాతి సూపర్ వైజార్ మురళీ వివిధ గ్రామాల ఏ ఎన్ ఎం లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ చాంప్ ఎన్టీఆర్ జిల్లా

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : ఈనెల 13 14 తేదీలలో కర్నూలు డిఎస్ఏ స్విమ్మింగ్ పూల్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్, జూనియర్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ లో ఎన్టీఆర్ జిల్లా జట్టు ఓవరాల్ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి రమేష్ తెలిపారు. 30 బంగారు, 21 రజత, 14 కాంస్య పతకాలతో 227 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచిందన్నారు. 101 పాయింట్లతో విశాఖపట్నం 2వ స్థానంలో, 89 పాయింట్లు కృష్ణాజిల్లా మూడో స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎన్టీఆర్ జిల్లా సిమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎం ఓబుల్ రెడ్డి, కోశాధికారి కే రమేష్, స్విమ్మింగ్ కోచ్లు మాల్యాద్రి , లక్ష్మణ్, సర్ విజ్జి స్విమ్మింగ్ పూల్ ఇంచార్జ్ బి రాంబాబు అభినందించారు

విష్ణు చౌదరిని తక్షణమే అరెస్ట్ చేయాలి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-విజయవాడ: ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగ యువతను మోసం చేసిన బ్రైట్ కెరియర్ సీఈఓ విష్ణు చౌదరిని తక్షణం అరెస్టు చేయాలని ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు లంకా గోవిందరాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ నేతలతో కలిసి సోమవారం పోలీసు కమీషనర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్‌లో పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ స్థానిక గాంధీనగర్‌లో ఉన్న బ్రైట్ కెరియర్ గ్రూపు సీఈఓ విష్ణు చౌదరి, మేనేజర్లు విజయేంద్ర సింగ్, ఆకాష్ సింగ్‌లు నెదర్లాండ్ లోని ఆర్మో ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నెలకు 3000 యూరోస్ (ఇండియన్ కరెన్సీలో రూ.2,89,000) ఇప్పిస్తామని ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు 120 మందిని, దేశవ్యాప్తంగా 500 మంది నిరుద్యోగుల వద్ద నుండి ఒక్కొక్కరికి 75 వేల రూపాయల చొప్పున ఫీజులు వసూలు చేశారని తెలిపారు. ఆరోగ్య పరీక్షలు, శరీరిక ధారుడ్య పరీక్షలు అన్నీ పూర్తి చేసుకొని నియామక ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి, కార్యాలయం మూసివేసి నిరుద్యోగులను నట్టేట ముంచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బ్రైట్ కెరియర్ గ్రూప్ ద్వారా నష్టపోయిన బాధితులు పక్షాన ఏఐవైఎఫ్ పోరాడుతుందని, వారికి న్యాయం జరిగే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలో చేపడతామని చెప్పారు. విజయవాడ కేంద్రంలో అనేక సంస్థలు ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్న జిల్లా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని విమర్శించారు. నిరంతర పర్యవేక్షణ, సరైన విధానం లేకపోవడమే ఇటువంటి ఘటనలకు కారణమని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర డిప్యూటీ సీఎం, హోం మంత్రి, డీజీపీలను కలిసి వినతి పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రైట్ కెరియర్ గ్రూప్ సంస్థ బాధితులు ఎన్ ఆదిత్య, ఎస్. జై రామ్, ఏఐవైఎఫ్ నాయకులు సింగంశెట్టి మోహన్ ప్రసాద్, గాడి అజయ్, కే.కార్తీక్ ,హరీష్ పాల్గొన్నారు.

మురుకుట్లకు నివాళి

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : లింగగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మురుకుట్ల రామారావు సంతాప సభ కార్యక్రమంలో సోమవారం పాల్గొని చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులర్పించిన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం. రఘురామ్, శాసనసభ్యులు శ్రీరాం.రాజగోపాల్ తాతయ్య. వీరు మాట్లాడు తూ ఈ గ్రామం లో బడుగు బలహీన వర్గాల వారి కోసం నిత్యం పనిచేసే వాడు రామారావు అన్ని గ్రామ సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి కీ కృషి చేశారని. ఆయన లేని లోటు తెలుగుదేశం పార్టీ కి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి వేనేటి. గోపాలకృష్ణ మూర్తి. మండల. టిడిపి అధ్యక్షులు. చింతల. సీతారామయ్య. లగడపాటి. ప్రవీణ్. మాదినేని. వెం ట్రావు. శివ. మురుకుట్ల. వెంకటేశ్వరరావు. బొర్రయ్య. తదితరులు పాల్గొన్నారు.

లెక్కలు సరి చేసేందుకు తిప్పలు

పెట్టిన ఖర్చులకు తీర్మానాల వేట.. సభ్యుల ఆగ్రహంతో వెనక్కు తగ్గిన వైనం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలపరిషత్తు నిధుల వినియోగం విషయం విచారణలో రోజుకో కొత్త విషయాలు వెలుగు చూస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో పెట్టిన ఖర్చులకు సంబంధించి లెక్కలు సరి చేసేందుకు కార్యాలయంలోని కొందరు ఉద్యోగులు ప్రయత్నాలు ఆరంభించినట్లు సమాచారం. దీనిలో భాగంగా గత ప్రభుత్వ హయాంలో అనధికారికంగా ఖర్చయిన మొత్తాన్ని సభ్యుల ఆమోదం మేరకు అధికారికంగా ఖర్చు చేసినట్లు చూపేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు సమాచారం. గతంలో పెద్దమొత్తం ఖర్చయిన నిధుల వ్యయానికి సంబంధించి తాజాగా గత తీర్మానాల పుస్తకంలో నమోదు చేసి, ఆమోదం జరిగినట్లు చూపే ప్రయత్నం చేసినట్లు వినికిడి. వీటికి ఆమోదం తెలపాలంటూ కొందరు సభ్యులను కార్యాలయ సిబ్బంది కలవగా, వారు ఆగ్రహం వ్యక్తం చేయటంతో విషయం బయటకు పొక్కింది. సుమారు రూ.22లక్షల మొత్తాన్ని బ్లీచింగ్ కొనుగోలు, చేతిపంపుల మరమ్మత్తు సామాగ్రి కొనుగోలు వంటి వివిధ రూపాల్లో ఖర్చయినట్లు తీర్మానాలు చేర్చి సంతకాల కోసం సభ్యులను కలిసినట్లు సమాచారం. ఇంత మొత్తం తమకు సంబంధం లేకుండా ఖర్చు చేసి, తాజాగా తీర్మానాల పుస్తకంలో సంతకాలు ఏంటని ప్రశ్నించినట్లు ప్రచారం జరుగుతోంది. విస్సన్నపేట నుంచి మండలపరిషత్తు నిధుల వినియోగంపై ఉన్నతాధికారులకు గతంలోనే ఫిర్యాదులు అందగా, విచారణకు ఆదేశించిన విషయం పాఠకులకు విదితమే. ఈ ఆదేశాలు జారీ అయి కొన్ని నెలలు గడచినా, విచారణ చేయాల్సిన మండలస్థాయి అధికారులు ఆదిశగా పట్టించుకోలేదు. ఎన్నికల విధుల్లో ఉండటంతో విచారణలో జాప్యం జరిగిందని, మరికొద్దిరోజుల్లో విచారణ చేస్తామని విచారణ ఆదేశాలు అందుకున్న ప్రస్తుత ఎంపీడీవో ఎం.విజయకుమారి రెండు నెలల క్రితం తెలిపినా, నేటి వరకు విషయం విచారణకు నోచుకోలేదు. పెద్దమొత్తం దుర్వినియోగం జరిగినా, కనీస విచారణ లేకపోవటంతో కొందరు స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు మరికొందరు రాష్ట్రస్థాయి అధికారులకు ఫిర్యాదులు పంపారు. దీంతో జిల్లా ఉన్నతాధికారులు మరోమారు ఈ విషయమై దృష్టి సారించటంతో సిబ్బంది ఈ దిశగా తమ ప్రయత్నాలు ఆరంభించినట్లు తెలుస్తోంది.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ఉపేంద్రబాబుకు ఐజేయూ, ఏపీయూడబ్ల్యూజే నివాళి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ పూర్వపు అధ్యక్షులు కీ"శే" గారపాటి ఉపేంద్ర బాబుకు ఏపీయూడబ్ల్యూజే నాయకులు, ఐజెయు నాయకులు నివాళులర్పించారు.ఉపేంద్ర బాబు ఆంధ్రజ్యోతి డిప్యూటీ ఎడిటర్ గా దీర్ఘకాలం పనిచేశారు.విజయవాడ సమీపంలోని కాసరనేని వారి పాలెంలో సోమవారం జరిగిన ఉపేంద్ర బాబు దశదిన కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకత్వ బృందం పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఉపేంద్ర బాబుకు నివాళులర్పించిన వారిలో ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు ఐ.విసుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఐజేయు కార్యదర్శి డి.సోమసుందర్, సీనియర్ సంపాదకులు కే.రామచంద్రమూర్తి,స్పాట్ న్యూస్ పూర్వ డైరెక్టర్ రామ్ ప్రసాద్, ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షుడు కంచల జయరాజ్,జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్.కెబాబు, సీనియర్ ఫోటో జర్నలిస్టు డి.సీతారామ్,సాంబశివరావు తదితరులు ఉన్నారు.

విజయవాడలో నటి వర్ష సందడి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: ప్రసిద్ధ సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ మరియు అష్ఫద్ హబీబ్ సలోన్స్ వ్యవస్థాపకుడైన అష్ఫద్ హబీబ్, ఆంధ్రప్రదేశ్‌లో అష్ఫద్ హబీబ్ ప్రీమియం సలోన్స్ ను విజయవాడ లో సినీనటి జబర్దస్త్ వర్ష, అష్ఫద్ హబీబ్, విజయవాడ ఎమ్.ఎల్.ఎ గద్దె రామ్మోహన్, మహేష్ మరియు షహబుద్దిన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ దేశంలోనే అమరావతి ఒక అత్యంత ప్రతిష్టాత్మక నగరంగా మారనుందని, ముంబై ఢిల్లీ బెంగళూరు నగరాలకు దీటుగా అమరావతిని సీఎం చంద్రబాబు తీర్చిదిద్దానున్నారని ఉన్నారని తెలియజేశారు. ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు అమరావతిలో లభిస్తాయన్నారు. అనంతరం నటి వర్ష మాట్లాడుతూ ఆత్మవిశ్వాసమే మన అందాన్ని పెచ్చుతుందన్నారు. అష్ఫద్ హబీబ్ సలోన్స్ వ్యవస్థాపకుడు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో మా ఈ బ్రాండ్ తీసుకురావడం చాల సంతోషంగా ఉంది అని హైదరాబాద్ లో చంచలు గూడ జైల్లో ఖైదీలకు ట్రైనింగ్ ఇస్తున్నా అని, తెలిపారు.16 సంవత్సరాల పాటు డా. ఏపీజే అబ్దుల్ కలాం వ్యక్తిగత హెయిర్ స్టైలిస్ట్ అనేక బాలీవుడ్ సెలబ్రిటీల స్టైలిస్ట్ అని బ్రాండ్ మన తెలుగు రాష్ట్రాల్లో తీసుకురావడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు.

అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం లో జరుగు అన్నదానంకు ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం రైతు పేట వాస్తవ్యులు కమతం వెంకటేశ్వరరావు సరిత దంపతులు శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకానికి రూ.11,100 విరాళం ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి తిరుమలేశ్వర్ రావుకు సోమవారం అందజేశారు వారికి అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి శేషా వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు.

తిరుపతమ్మ షాపుల ఆదాయం రూ.7.37 లక్షలు

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలులో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ప్రాంగణం వున్న 20 షాపులకు 31-3-2025 వరకు బహిరంగ వేలం అమ్మ వారి బేడా మండపంలో నిర్వహించగా 8..9.. నంబర్లు కు ఎవరు పాటకు రాక పోవడంతో 18 షాపులకు వేలం నిర్వహించారు. వీటి ద్వారా శ్రీ తిరుపతమ్మ అమ్మ వారికి 7 లక్షల 37 వేల 500 రూపాయలు ఆదాయం వచ్చి నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి రమేష్ నాయుడు. చైర్మన్ జంగాల శ్రీనివాస్ తెలిపారు.

విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఆకర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ విద్యాధరపురంలోని బెజవాడ రాజారావు హై స్కూల్‌లో విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా ఆకర్ష ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ గర్రె శంకర రావు హాజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ హెల్త్ హైజీన్, ఆస్ట్రో ఫిజిక్స్ మీద వర్క్ షాఫ్ గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే టెక్నాలజీ మీద లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఐఓటీ సెన్సార్‌లను ప్రదర్శించారు. దీనికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సహకరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రెసిడెంట్ అండ్ కరస్పాడెంట్ బెజవాడ రాజారావు, డీ.సాయి సతీష్, సైకాలజీస్ట్ గాయత్రి, స్కూల్ ప్రిన్సిపాల్ కే.లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

Notice

IN THE HON'BLE COURT OF THE XII ADDL DISTRICT JUDGE AT VIJAYAWADA
I.A.No. 407/2023 IN OS.NO.14/2020
Between :
Lingamallu Chakradhar & Others .... Petitioners/Plaintiffs
AND
P.Srinivas (Died) & Others .... Respondents/Defendants
To,
R7:- The Manager, Yes Bank, Patamata, Vijayawada.
R8:- P.Kiran, S/o Srinivas, H.No.6-1-738 to 740 Flat.No. 306, Garonda Godavari Apartments, Jewellery street, Khairatabad, Hyderabad.
R9:- P. Swathi, D/o Srinivas, H.No.6-1-738 to 740 Flat.No. 306, Garonda Godavari Apartments, Jewellery street, Khairatabad, Hyderabad.
The above petition was filed for impleading Respondents 8 and 9 as LRs of Deceased 1 st Defendant P.Srinivas and the said I.A is posted to 18.07.2024 for your appearance. You have to attend at 10.30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate,failing which the above Suit will be decided setting you Exparte.
(By Order of the Court)
Ch. Ajay Kumar,B.Com.,B.L, Advocate, Jadagamvari Street Suryaraopet, Vijayawada-2
Ph: 2432345; 9848128444.

Notice

IN THE HON'BLE COURT OF THE XII ADDL DISTRICT JUDGE AT VIJAYAWADA
I.A.No. 406/2023 IN OS .NO.14/2020
Between :
Lingamallu Chakradhar & Others .... Petitioners/Plaintiffs
AND
P.Srinivas (Died) & Others .... Respondents/Defendants
To,
R7:- The Manager, Yes Bank, Patamata, Vijayawada.
R8:- P.Kiran, S/o Srinivas, H.No.6-1-738 to 740 Flat.No. 306,Garonda Godavari Apartments, Jewellery street, Khairatabad, Hyderabad.
R9:- P. Swathi, D/o Srinivas, H.No.6-1-738 to 740 Flat.No. 306,Garonda Godavari Apartments, Jewellery street, Khairatabad, Hyderabad.
The above petition was filed to set a side the abatement against the 1 st Defendant and the said I.A is posted to 18.07.2024 for your appearance. You have to attend at 10.30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above Suit will be decided setting you Exparte.
(By Order of the Court)
Ch. Ajay Kumar,B.Com.,B.L, Advocate, Jadagamvari Street Suryaraopet, Vijayawada-2
Ph: 2432345; 9848128444.

Notice

IN THE HON'BLE COURT OF THE XII ADDL DISTRICT JUDGE AT VIJAYAWADA
I.A.No. 405/2023 IN OS .NO.14/2020
Between :
Lingamallu Chakradhar & Others .... Petitioners/Plaintiffs
AND
P.Srinivas (Died) & Others .... Respondents/Defendants
To,
R7:- The Manager, Yes Bank, Patamata, Vijayawada.
R8:- P.Kiran, S/o Srinivas, H.No.6-1-738 to 740 Flat.No. 306, Garonda Godavari Apartments, Jewellery street, Khairatabad, Hyderabad.
R9:- P. Swathi, D/o Srinivas, H.No.6-1-738 to 740 Flat.No. 306, Garonda Godavari Apartments, Jewellery street,Khairatabad, Hyderabad.
The above petition was filed to condone the delay of 524 days in filing the petition to implead the proposed Defendants 8 and 9 as LRs of Deceased 1 st Defendant P.Srinivas and the said I.A is posted to 18.07.2024 for your appearance. You have to attend at 10.30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above Suit will be decided setting you Exparte.
(By Order of the Court)
Ch. Ajay Kumar,B.Com.,B.L, Advocate Jadagamvari Street Suryaraopet, Vijayawada-2 .
Ph: 2432345; 9848128444.

Notice

IN THE HON'BLE COURT OF THE XII ADDL DISTRICT JUDGE AT VIJAYAWADA
I.A.No. 410/2023 IN I.A.NO.210/2020 IN OS .NO.14/2020
Between :
Lingamallu Chakradhar & amp; Others .... Petitioners / Plaintiffs
AND
P.Srinivas (Died) & Others .... Respondents/Defendants
To,
R4:- P.Kiran, S/o Srinivas, H.No.6-1-738 to 740 Flat.No. 306,Garonda Godavari Apartments, Jewellery street, Khairatabad, Hyderabad.
R5:- P. Swathi, D/o Srinivas, H.No.6-1-738 to 740 Flat.No. 306, Garonda Godavari Apartments, Jewellery street, Khairatabad, Hyderabad.
The above petition was filed for impleading Respondents 4 and 5 as LRs of Deceased 1 st Defendant P.Srinivas and the said I.A is posted to18.07.2024 for your appearance. You have to attend at 10.30 AM on thatday before the above said Hon'ble Court in person or through advocate,failing which the above Suit will be decided setting you Exparte.
(By Order of the Court)
Ch. Ajay Kumar,B.Com.,B.L, Advocate Jadagamvari Street Suryaraopet, Vijayawada-2.
Ph: 2432345; 9848128444

Notice

IN THE HON'BLE COURT OF THE XII ADDL DISTRICT JUDGE AT VIJAYAWADA
I.A.No. 409/2023 IN I.A.NO.210/2020 IN OS .NO.14/2020
Between :
Lingamallu Chakradhar & Others .... Petitioners/Plaintiffs
AND
P.Srinivas (Died) & Others .... Respondents/Defendants
To,
R4:- P.Kiran, S/o Srinivas, H.No.6-1-738 to 740 Flat.No. 306, Garonda Godavari Apartments, Jewellery street, Khairatabad, Hyderabad.
R5:- P. Swathi, D/o Srinivas, H.No.6-1-738 to 740 Flat.No. 306,Garonda Godavari Apartments, Jewellery street, Khairatabad, Hyderabad.
The above petition was filed to set a side the abatement against the 1 st Respondent and the said I.A is posted to 18.07.2024 for your appearance.You have to attend at 10.30 AM on that day before the above said Hon'bleCourt in person or through advocate, failing which the above Suit will be decided setting you Exparte.
(By Order of the Court)
Ch. Ajay Kumar,B.Com.,B.L, Advocate Jadagamvari Street Suryaraopet, Vijayawada-2.
Ph: 2432345; 9848128444

Notice

IN THE HON'BLE COURT OF THE XII ADDL DISTRICT JUDGE ATVIJAYAWADA
I.A.No. 408/2023 IN I.A.NO.210/2020 IN OS .NO.14/2020
Between :
Lingamallu Chakradhar & Others .... Petitioners/Plaintiffs
AND
P.Srinivas (Died) & amp; Others .... Respondents/Defendants
To,
R4:- P.Kiran, S/o Srinivas, H.No.6-1-738 to 740, Flat.No. 306,Garonda Godavari Apartments, Jewellery street, Khairatabad, Hyderabad.
R5:- P. Swathi, D/o Srinivas, H.No.6-1-738 to 740 Flat. No. 306, Garonda Godavari Apartments, Jewellery street, Khairatabad, Hyderabad.
The above petition was filed to condone the delay of 524 days in filing the petition to implead the proposed Respondents 4 and 5 as LRs ofDeceased 1 st Defendant P.Srinivas and the said I.A is posted to 18.07.2024 for your appearance. You have to attend at 10.30 AM on that day before theabove said Hon'ble Court in person or through advocate, failing which the above Suit will be decided setting you Exparte.
Ch. Ajay Kumar,B.Com.,B.L, Advocate Jadagamvari Street Suryaraopet, Vijayawada-2
Ph: 2432345; 9848128444

BEFORE THE HONORABLE A.P.CO OPERATIVE TRIBUNAL AT VIJAYAWAADA
O.P.NO. 9/2024
BETWEEN:-
AMARAVATI PEOPLES MULTI PURPOSE MUTUALLY AIDED CO OPERATIVE SOCIETY LTD, - PETITIONER
AND
KANAJAM NAGA SIVA KUMAR AND ANOTHER - RESPONDENTS
To
1st RESPONDENT:-
KANAJAM NAGA SIVA KUMAR, S/o. (LATE) RAMA MOHANA RAO, RESIDENT OF DOOR NO.40-15/1-7, BRUNDAVAN COLONY, VIJAYAWADA-520 010.
2nd RESPONDENT:-
KANAJAM VENKATESWARI, W/o. NAGA SIVA KUMAR, RESIDING AT DOOR NO.40-15/1-7, BRUNDAVAN COLONY, VIJAYAWADA- 520 010.
Please take Notice that the above Petition is filed against you and the same is posted on 01-08-2024 for your appearance.
Therefore you are hereby directed to appear on 01-08-2024 at 10.30 A.M, either in Person or through your Advocate before the Honourable Tribunal and in default the matter will be decided exparte.
(BY ORDER OF THE HONOURABLE TRIBUNAL)
MD.HAYAD, B.Com., B.L., ADVOCATE
#41-9-18, L.R.K. Towers, SF-2, 2nd Floor, Ramalayam Street, Naidupeta, Krishna lanka, Vijayawada-13

BEFORE THE HONORABLE A.P.CO OPERATIVE TRIBUNAL AT VIJAYAWAADA
O.P.NO. 10/2024
BETWEEN:-
AMARAVATI PEOPLES MULTI PURPOSE MUTUALLY AIDED CO OPERATIVE SOCIETY LTD, - PETITIONER
AND
KANAJAM NAGA SIVA KUMAR AND ANOTHER - RESPONDENTS
To
1st RESPONDENT:-
KANAJAM NAGA SIVA KUMAR, S/o. (LATE) RAMA MOHANA RAO, RESIDENT OF DOOR NO.40-15/1-7, BRUNDAVAN COLONY, VIJAYAWADA-520 010.
2nd RESPONDENT:-
KANAJAM VENKATESWARI, W/o. NAGA SIVA KUMAR, RESIDING AT DOOR NO.40-15/1-7, BRUNDAVAN COLONY, VIJAYAWADA- 520 010.
Please take Notice that the above Petition is filed against you and the same is posted on 01-08-2024 for your appearance.
Therefore you are hereby directed to appear on 01-08-2024 at 10.30 A.M, either in Person or through your Advocate before the Honourable Tribunal and in default the matter will be decided exparte.
(BY ORDER OF THE HONOURABLE TRIBUNAL)
MD.HAYAD, B.Com., B.L., ADVOCATE
#41-9-18, L.R.K. Towers, SF-2, 2nd Floor, Ramalayam Street, Naidupeta, Krishna lanka, Vijayawada-13

ఇనాం భూముల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



విశాలాంధ్ర నందిగామ రూరల్ : ఇనాం భూముల సమస్యలను పరిష్కరించాలని ఇనాం భూముల రైతు సంఘం రాష్ట్ర నాయకులు రాటకొండ రామకోటేశ్వరరావు(ప్రెస్) రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కి అమరావతి లోని ఆయన కార్యాలయంలో సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మంత్రికి విన్నవించిన వినతిపత్రం ఆధారంగా మాట్లాడుతూ ఇనాం భూముల రాష్ట్రంలో 25వేల ఎకరాల్లో సుమారు 5 లక్షల మంది ఇనాం భూముల రైతులు ఉన్నారని వారి సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.
దీనిపై గత టిడిపి ప్రభుత్వంలో ఇచ్చిన ఆర్డినెన్స్ మళ్లీ తీసుకువచ్చి అసెంబ్లీలో తీర్మానం చేయించి రైతు కష్టాలను తొలగించాలని ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న రాష్ట్ర రైతుల సమస్యను కూటమి ప్రభుత్వం పరిష్కరించే దిశగా సహకరించాలని రామకోటేశ్వరరావు మంత్రి ని కోరారు మంత్రివర్యులు స్పందిస్తూ ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు

ఆదేశాల ఉపసంహరణకై ఆందోళన

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విద్యారంగ అభివృద్ధికి అవాంతరంగా మారిన జీవోలను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సోమవారం విస్సన్నపేటలో ఆందోళన చేశారు. గత ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణల పేరుతో విద్యార్థులను, ఉపాధ్యాయులను అవస్థలు పాలు చేసేలా జీవో నెం.54, 117లను ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.
ఈ ఆదేశాల కారణంగా ప్రభుత్వ విద్యారంగం ప్రశ్నార్థకంగా మారి, ఉనికి కోల్పోవటమే కాక, పెద్దసంఖ్యలో పేద కుటుంబాలు విద్యకు దూరమవుతాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళన అనంతరం సంఘం సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బిసిహెచ్.సూర్యనారాయణ, మండలకమిటీ అధ్యక్షురాలు కె.చైతన్య, నాయకులు బివి.రామారావు, పి.రామకృష్ణారెడ్డి, కె.రంగా, ఎ.మురళి, వెంకటేశ్వర్లు, చంటిబాబు, రాంబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బ్రావియా థియేటర్ బార్ 8, బార్ 9 సౌండ్‌బార్‌లతో ఇంట్లోనే సినిమా అనుభవం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సోనీ ఇండియా తమ సరికొత్త బ్రావియా థియేటర్ బార్ 8, బ్రావియా థియేటర్ బార్ 9లను విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ అత్యాధునిక సౌండ్‌బార్‌లు ఆడియో, దృశ్య సాంకేతికతలలో సోనీ నైపుణ్యాన్ని మిళితం చేసి ఇంట్లో అసమానమైన సినిమాటిక్ అనుభూతిని అందించేలా రూపొందించబడ్డాయి. సోనీ యొక్క నూతన బ్రావియా థియేటర్ బార్‌లు ఇంటి వీక్షణ అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడ్డాయి.
పెద్ద స్క్రీన్‌లోని మ్యాజిక్‌ను మీ గదిలో సౌకర్యవంతంగా తీసుకువస్తుంది. స్ట్రీమింగ్ సేవల విస్తరణ, హెూమ్ ఎంటర్‌టైన్‌మెంట్ పెరుగుతున్న ధోరణితో, 11 స్పీకర్ యూనిట్‌లతో కూడిన బ్రావియా థియేటర్ బార్ 8, 13 స్పీకర్ యూనిట్‌లతో కూడిన బార్ 9, అసాధారణమైన శబ్ద నాణ్యత, అత్యాధునికత సాంకేతికతతో మీ సినిమా రాత్రులను మార్చడానికి సెట్ చేయబడ్డాయి.

ఏడీఐఏ అనుబంధ సంస్థ ద్వారా పర్పుల్ గ్రూపునకు రూ.వెయ్యి కోట్ల ఫండింగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని ప్రముఖ ఓమ్ని చానెల్ బ్యూటీ ప్లాట్‌ఫారమ్‌లలో ఒకటైన పర్పుల్ గ్రూప్, ఇతర పెట్టుబడిదారుల భాగస్వామ్యంతో పాటు అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ద్వారా ఒక వెయ్యి కోట్ల రూపాయల వరకు నిధులను సేకరిస్తున్నట్లు ప్రకటించింది. ఇది ప్రాథమిక, ద్వితీయ షేర్ల కలయికను కలిగి ఉంటుంది.
వ్యూహాత్మకంగా తన ఆఫ్‌లైన్ ఉనికిని విస్తరిస్తూ, పర్పుల్ గ్రూప్ తన ఆరు డైరెక్ట్ టు కన్స్యూమర్ ప్రైవేట్ బ్రాండ్‌లను రిటైల్ చేస్తుంది. వీటిలో ఫేసెస్ కెనడా, ఆల్ఫ్స్ గుడ్‌నెస్, గుడ్ వైబ్స్, కార్మేసి, డెర్మ్‌డాక్, నై బేలు బహుళ టచ్ పాయింట్‌లలో ఉన్నాయి. బ్రాండ్ భారతదేశంలో 1500కు పైగా సహాయక, 40 వేలకు పైగా టచ్ పాయింట్‌లను కలిగి ఉంది.

ఐక్యూ ఫుల్లీ లోడెడ్ స్మార్ట్ ఫోన్ ఐక్యూ జెడ్9 లైట్ 5జీ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ: హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన ఐక్యూ తన ఫుల్లీ లోడెడ్ జెడ్ సిరీస్ ఐక్యూ జెడ్ 9 లైట్ 5జీకి తాజా అదనంగా భారతదేశంలో లాంచ్ చేసింది. శక్తివంతమైన ప్రాసెసర్, స్టెల్లార్ డిజైన్, సోనీ ప్రైమరీ కెమెరాతో మొదటిసారి 5జీ యూజర్లకు ఈ స్మార్ట్ ఫోన్ అనువైన ఎంపిక. మీడియాటెక్ డైమెన్సిటీ 6300 5జీ మొబైల్ ప్లాట్ ఫామ్‌పై ఐక్యూ జెడ్9 లైట్ స్మార్ట్ ఫోన్ పనిచేయనుంది. తాజా 6ఎన్‌ఎమ్ ప్రాసెస్ టెక్నాలజీపై నిర్మించిన దీని 8కోర్ సీపీయూ ఆర్కిటెక్చర్, 414 కెం కంటే ఎక్కువ ఆకట్టుకునే ఎంటీయూ స్కోరును సాధిస్తుంది. అంతరాయం లేని మల్టీటాస్కింగ్, లాగ్-ఫ్రీ గేమింగ్, అప్రయత్నమైన యాప్ స్క్రోలింగ్ను నిర్ధారిస్తుంది. సూపర్ ఫాస్ట్ డౌన్ లోడింగ్ స్పీడ్, డ్యూయల్ సిమ్ 5జీ, ఫ్యూచర్ రెడీ టెక్నాలజీ, 8 5జీ బ్యాండ్లతో స్థిరమైన 5జీ కనెక్టివిటీతో ఐక్యూ జెడ్9 లైట్ వేగం, కనెక్టివిటీని పునర్నిర్వచిస్తుంది. తక్కువ బ్లూ లైట్ ఉద్గారాల కోసం టీయూవీ సర్టిఫికేషన్ తో 90 హెర్ట్జ్ అల్ట్రా బ్రైట్ డిస్ ప్లే, 840 నిట్స్ హై బ్రైట్ నెస్ మోడ్‌ను కలిగి ఉన్న ఇది ఇండోర్, అవుట్ డోర్ సెట్టింగ్స్ రెండింటిలోనూ అంతరాయం లేని విజిబిలిటీని అందిస్తుంది. ఐక్యూ జెడ్9 లైట్ స్మార్ట్ ఫోన్‌లో 50 మెగాపిక్సెల్ సోనీ ఏఐ కెమెరా, 2 మెగాపిక్సెల్ బోకే కెమెరా ఉన్నాయి. దీని ధర రూ.9,999 నుండి ప్రారంభమవుతుంది. జూలై 20 నుండి అమెజాన్.ఇన్, ఐక్యూ ఇ-స్టోర్‌లో అమ్మకానికి అందుబాటులో ఉంటుంది.

జల సంరక్షణపై కేంద్ర బృందం సంతృప్తి

క్షేత్రస్థాయి పనులు పరిశీలన

విశాలాంధ్ర-విజయవాడ: ఎన్టీఆర్ జిల్లాలో జల సంరక్షణ పథకం అమలుపై జలశక్తి అభియాన్ కేంద్ర బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. జలశక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ బి.మాధవరావు , సైంటిస్ట్ రేష్మా ఎస్ రామన్ పిళ్లైతో కూడిన కేంద్ర బృందం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) అమలుపై సంతృప్తి వ్యక్తం చేసింది. కేంద్ర బృందం ఎన్టీఆర్ జిల్లాలో మూడు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం జిల్లాకు వచ్చింది. మొదటి రోజు జిల్లాలోని విజయవాడ రూరల్ మండలంలోని నున్న, పాతపాడు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి భూగర్భ జలాలు, నీటి సంరక్షణ కోసం మామిడితోటలో తవ్విన ఫారం పాండ్, రింగ్ ట్రెంచ్ పనులను పరిశీలించారు. క్షేత్ర పర్యటన సందర్భంగా కేంద్ర బృందం రైతులు, లబ్ధిదారులతో మాట్లాడి వారి నుండి కొనసాగుతున్న పథకాలపై అభిప్రాయాన్ని సేకరించింది. అలాగే పథకం అమలు, వినియోగంపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ జె.సునీత, జిల్లా పంచాయతీ అధికారి శివప్రసాద్ యాదవ్, గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్‌ఈ) రమణతో కలిసి బృందం సభ్యులు కాలువ ప్లాంటేషన్, తాగునీటిని పరిశీలించారు. నీటి ట్యాంకులు, రీఛార్జ్ పిట్స్, ఇతర క్షేత్ర పర్యటనకు ముందు బృందం సభ్యులు ఎన్టీఆర్ కలెక్టర్, ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ జి సృజనతో సమావేశమైయ్యారు. ఎంజీఎన్‌ఆర్‌జీఎస్, జల్ శక్తి అభియాన్ పనుల వివరాలను, వాటి పురోగతి నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆమె వివరించారు. ఈ పథకం కింద రూ.60.88 కోట్ల విలువైన 4,804 పనులు చేపట్టామని, ఈ పనులన్నీ పురోగతిలో ఉన్నాయని తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే, 2023-24 మే వరకు వర్షపాతం తక్కువగా నమోదైందని ఆమె చెప్పారు. కేంద్ర నోడల్ అధికారి బి.మాధవరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో జలశక్తి అభియాన్ పథకం అమలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని పనులకు జియోట్యాగింగ్ నిర్వహించడం పట్ల జిల్లా అధికారులను ఆయన అభినందించారు. రైతులతో మాట్లాడిన సందర్భంగా ఫారం చెరువులు, రింగ్ ట్రెంచ్‌ల వల్ల కలిగే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. పథకంపై రైతుల అభిప్రాయాలను ఆయన తీసుకున్నారు. టెక్నికల్ ఆఫీసర్ రేష్మా ఎస్ రామన్ పిళ్లై మాట్లాడుతూ భూగర్భ జలాలను పెంపొందించేందుకు క్యాచ్ ద రెయిన్ పేరుతో జల్ శక్తి అభియాన్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాదిలో ఫారం చెరువు ఫలితాలు కనిపిస్తాయని లబ్ధిదారుల్లో ఒకరైన సాంబశివారెడ్డి తెలిపారు. అయితే మెట్ట ప్రాంత రైతాంగానికి చెరువులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

అంజుమన్ హిఫాజతే ఔకాఫ్ రాష్ట్ర సమితి ఆవిర్భావం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : అంజుమన్ హిఫాజతే ఔకాఫ్ రాష్ట్ర సమితి నూతనంగా ఆవిర్భావం జరిగింది.సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ వాక్ఫ్ బోర్డు సీఈవో,హైకోర్ట్ న్యాయవాది జనాబ్ షబ్బర్ భాష గారిని,ఉప అధ్యక్షులుగా మయన మహమ్మద్ సల్మాన్ ఖాన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సిద్ధవటం పీఠాధిపతి పీర్ సయ్యద్ షా షబ్బీర్ ఆలం ఖాద్రి, ఉర్ఫ్ పాలిమాత్ దర్వేష్ సాహెబ్ ఎన్నుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర అంజుమన్ తరపు నుండి జిల్లా కమిటీలు ఏర్పాటు చేసి రాష్ట్ర వక్ఫ్ బోర్డు సంస్థల భూములు పరిరక్షణ చేయుటకు,కొంత మంది అవినీతి వాక్ఫ్ బోర్డు అధికారులు,అవినీతి పాలన మీద పోరాటం చేయటం జరుగుతుందన్నారు.ఎవరైతే ఏపీ వక్ఫ్ బోర్డు అధికారుల బాధితులు,అనగా మసీదు మూతవల్లీలు,దర్గా ముజావర్ల వంశపార్యంపర ఉన్నారో వారి హక్కులు కోసం,ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి వారికి న్యాయం చేకూరుస్తుందన్నారు. ముస్లిం కబురస్థాన్ ల భూముల కాపడుటకు మా సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తుంది.అంజుమన్ యొక్క తక్షణ ఆశయాలు,గత ప్రభుత్వంలో దాదాపు పదివేల కోట్ల విలువ గల వాక్ఫ్ బోర్డు భూములు ప్రైవేటు వ్యక్తులకు చేతులకు అప్పచెప్పిన గత వైసీపీ ప్రభుత్వం, ముఖ్యంగా మాజీ డిప్యూటీ సీఎం అమ్జాద్ బాషా అవినీతి వర్ణణీతం,అంజాద్ బాషా వాక్ఫ్ బోర్డు లో చేసిన అవినీతి కుంబకోణాలు ఒక్కుకోటి, మైనారిటీ సబ్ ప్లాన్ 25 వేల కోట్లు, 22ఎ వాక్ఫ్ సంస్థ ల వేల కోట్ల భూముల అన్యాక్రాంతం మీద సిట్ విచారణ జరిపించాలన్నారు.రాష్ట్ర ముస్లింలకు చెందిన వాక్ఫ్ సంస్థలో రాజకీయ నాయకులు పెత్తనం తొలగించాలి,రాష్ట్ర వాక్ఫ్ బోర్డు నందు జరుగుతున్నటువంటి,అవినీతి ప్రక్షాళన చేయాలన్నారు.తక్షణం అన్యాక్రాంతమైన వాటి గురించి విచారణ చేయటం,జిఓ నెంబర్ 18 పటిష్టంగా అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షైక్ ఆరిఫ్,సీఎస్ సాదిక్,సయెద్ మహబూబ్ బాషా, బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

అవగాహనతో వాహనాలు నడపాలి

విశాలాంధ్ర- కంచికచర్ల: డ్రైవింగ్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు డ్రైవింగ్ పట్ల పూర్తి అవగాహనను కలిగి ఉండాలని అప్పుడే సమర్ధవంతమైన డ్రైవింగ్ చెయ్యగలరని రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం. రాజుబాబు అన్నారు.కంచికచర్ల హైవే రోడ్డులో గల శ్రీ అన్నపూర్ణ హెవీ మోటర్ డ్రైవింగ్ స్కూల్ నందు సోమవారం నాడు హెవీ వాహనాలపై శిక్షణలు పొందుతున్న విద్యార్థులతో రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం. రాజుబాబు హాజరయ్యారు. రాజుబాబు మాట్లాడు తూ రోడ్డు ప్రమాదాలు తగ్గించే దిశగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనేక కార్యక్ర మాలు చేపడుతున్నాయని, అయినప్పటికీ రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించలేక పోతున్నామని ఆయన అన్నారు.వాహనాల డ్రైవింగ్ పట్ల పూర్తి అవగాహన లేకపోవడం నిర్లక్ష్యం వహించడం వంటివి ప్రమాదాలకు కారణాలని ఆయన అన్నారు.డ్రైవింగ్ పట్ల నైపుణ్యాన్ని పెంచడమే కాకుండా రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపొందించే విధంగా డ్రైవింగ్ స్కూల్ లలో శిక్షణలు ఇవ్వడం డ్రైవర్లకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రోడ్డు భద్రతపై తీసుకోవలసిన జాగ్రత్త లపై ఆయన వివరించారు.శ్రీ అన్నపూర్ణ హెవీ మోటార్ డ్రైవింగ్ స్కూల్ వ్యవస్థాపకులు బి. నారాయణరావు మాట్లాడుతూ 2022లో హెవీ మోటార్ డ్రైవింగ్ స్కూల్ ను ప్రారంభించడం జరిగిందని 50 జట్లకు ఇప్పటికే శిక్షణ ఇచ్చామన్నారు. సుమారు 800 మందికిపైగా హైవీ డ్రైవర్లగా శిక్షణను పొందారని, లైట్ మోటర్ వాహనాలకు సంబంధించి 1300 మంది పైగా శిక్షణ పొందారని ఆయన అన్నారు. శిక్షణ పొందినటు వంటి డ్రైవర్లు ప్రభుత్వ సంస్థలలో డ్రైవర్లుగా పనిచేస్తున్నారని ఆయన వివరించారు. డ్రైవింగ్ పట్ల పూర్తి అవగాహన కల్పించడమే ధ్యేయం గా ఈ డ్రైవింగ్ స్కూల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో డ్రైవింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్ రామారావు,డ్రైవింగ్ శిక్షకుడు ఎ ప్రేమ్ చంద్, శిక్షణ పొందు తున్న డ్రైవర్లు, డ్రైవింగ్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలను లైంగిక వేధింపులకు గురిచేసే యూట్యూబర్‌లపై పటిష్ట చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ: మహిళలను, విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురిచేస్తూ, విశృంఖలత్వంగా వ్యవహరించే సోషల్ మీడియా యూట్యూబర్‌లపై వెను వెంటనే చర్యలు తీసుకొని, కఠిన శిక్షలు విధించాలని మహిళా లోకం గర్జించింది. తరుణీతరంగాలు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పటమట సర్వోత్తమ గ్రంథాలయంలో జరిగిన మహిళా గళం రౌండ్ టేబుల్ సమావేశంలో మహిళలు, విద్యార్థినులు, రచయితలు, సమాజ సేవకులు పెద్ద ఎత్తున పాల్గొని తమ గళాన్ని వినిపించారు. తరుణీతరంగాలు అధ్యక్షురాలు డాక్టర్ రావి శారద సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఇటీవల కాలంలో విశృంఖలంగా మహిళలు, విద్యార్థినులు చిన్నారులు సైతం లైంగిక వేధింపులకు గురౌతున్నారని, అశ్లీల వ్యాఖ్యలతో సోషల్ మీడియా, యూట్యూబర్లు చేస్తున్న యీ వికృత క్రీడలను నిరోధించడానికి మహిళలను జాగృత పరచవలసి ఉన్నదన్నారు. ఈ అనైతిక చర్యలను మొగ్గలోనే తుంచి వేయటానికి స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, ప్రభుత్వాలు కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా తొలుత ఈ మార్పు కుటుంబం నుంచే రావాలని, ఆదర్శంగా పిల్లల పెంపుదల ఉండాలని, ఏదైనా వేధింపులకు అత్యాచారాలకు గురైనప్పుడు రాజకీయాలకు అతీతంగా స్పందించి పోలీసు వ్యవస్థ, ప్రభుత్వ యంత్రాంగం వెనువెంటనే చర్యలు కైకొని శిక్షలు పడేటట్లు చేసినట్లయితే మహిళలకు ఉపశమనం, ధైర్యం కలుగుతుందన్నారు. చాప కింద నీరులా విస్తరిస్తున్న ఈ విష సంస్కృతిని వెంటనే అరికట్టటానికి తగువిధంగా చర్యలు తీసుకోవాలని మహిళా లోకం కోరుతోందని, లక్ష సంతకాలతో ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తేవాలని ఈ సమావేశం వారు నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో తరుణీతరంగాలు కార్యదర్శి డి రమాదేవి సభ్యులు స్వరూపరాణి, ఉషారాణి, తదితరులతో పాటు విద్యార్థినులు కే ఆశ, మహాలక్ష్మి, రజని తదితరులు మహిళలు, ప్రత్యేకించి విద్యార్థినులు ఎదుర్కొంటున్న వేధింపులను వివరించారు.

డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలి

విశాలాంధ్ర-ఏ కొండూరు: మండలంలోని చీమలపాడు గ్రామం పాతూరులో క్షేత్రస్థాయిలో తిరువూరు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. హై స్కూల్ రోడ్డు, పాత పంచాయతి ఆఫీస్ రోడ్డు, అంగన్వాడి స్కూల్, పరిసర ప్రాంతాల్లో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ గురించి స్థానికులు ఫిర్యాదు చేయగా జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ శ్రీమతి లక్ష్మీ సాంబశివరావు కి తెలపగా మోర్ల సాంబశివరావు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ స్పందించి కార్మికులతో కచ్చా డ్రైనేజీ పూడికతీత పనులను ప్రారంభించారు. అలానే పలుచోట్ల వీధి దీపాలు వెలగక పోవడంతో సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బందికి తెలియజేయగా వారు వచ్చి వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ హై స్కూల్ రోడ్డు, మంచినీళ్ళ బావి రోడ్డు, అంగన్వాడీ కేంద్రం మరియు పాత పంచాయతీ కార్యాలయం వైపు డ్రైనేజీలు గురించి మరియు గ్రామంలోని సమస్యల గురించి స్థానిక ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు మరియు సంబంధిత శాఖ అధికారులతో చర్చించి గ్రామ సమస్యలకు పరిష్కార మార్గం చూపుతామని ఈ సందర్భంగా శ్రీనివాసరావు తెలియజేశారు.

నిష్పక్షపాతంగా వ్యవహరించే వారికే పాలకేంద్రం అప్ప చెప్పాలి

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: జూపూడి గ్రామంలోని విజయ పాలకేంద్రం సంఘ సభ్యులు అందరికీ అనుకూలంగా ఉండి నిష్పక్షపాతంగా వ్యవహరించే వారికే పాల కేంద్రం బాధ్యతలు అప్పజెప్పాలని రైతులు కోరారు. జూపూడి లోని పాల కేంద్రంలో సోమవారం జరిగిన విజయ డైరీ పాల సంఘ సభ్యుల సమావేశంలో రైతులు మాట్లాడుతూ గతంలో పాల కేంద్రం సభ్యుల ప్రెసిడెంట్ గా పాల కేంద్రం బాధ్యతలు నిర్వర్తించిన పిల్లుట్ల త్రివేణి భర్త వెంకటేశ్వరావు అను వారు అవకతవకలకు పాల్పడటంతో నూతన ప్రెసిడెంట్ గా దర్శి జ్యోతిరాజును ఎన్నుకొని పాలకేంద్రం బాధ్యతలు అప్ప చెప్పడం జరిగిందని, నేడు మరలా జ్యోతి రాజ్ ను ప్రెసిడెంట్ గా తొలగించి కొండలరావు కు ప్రెసిడెంట్ గా బాధ్యతలు జరిగిందని తెలిసిందని వాపోయారు. గతంలో ఆరోపణలు ఎదుర్కొన్న వారికే మళ్ళీ పాలకేంద్రం బాధ్యతలు కట్టబెట్టడానికి ప్రయత్నిస్తున్నారని రైతులు తెలిపారు. జ్యోతి రాజ్ మాట్లాడుతూ పాల కేంద్రం బాధ్యతలను సక్రమంగా నిర్వహించే వారికి ఎవరికి బాధ్యతలు ఇచ్చిన తనకు ఆక్షేపం లేదని, తనకు అప్పజెప్పినా సభ్యులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పాల కేంద్రం ను బాధ్యతగా నిర్వహిస్తానని తెలిపారు. రైతులు మాత్రం జ్యోతి రాజుకు బాధ్యతలు అప్పజెప్పిన రోజు నుండి ఈరోజు వరకు తమకు ఎలాంటి ఇబ్బంది లేదని, అయినా గతంలో ఆరోపణలు ఎదుర్కొని తమను ఇబ్బంది పెట్టిన వారికి బాధ్యతలు అప్పజెప్తే నేడు మరల ఎలా పాలు పోయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై విజయ పాల సంఘం మేనేజర్ దృష్టికి లిఖిత పూర్వకంగా అభ్యంతరాలను తెలియజేస్తూ సమాచారం ఇవ్వడం కూడా జరుగుతుందని తెలియజేశారు.గుమ్మా నారాయణ, బాదావతూ శీను, పీత శివకృష్ణ, బాణావతూ హనుమా, గోపిదేసి నాగేశ్వరరావు, చింకా గురువులు, బాదావత్తు సీతయ్య, దర్శి సూరిబాబు, బాధావతు పూజ, శ్రీను, దుర్గాబాయి, జగన్నాథం, బి కృష్ణయ్య, తేజ వత్తు దసరా, టీ సాంబశివరావు, ఉదారపు శంకర్ మరియు పాల సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు

ప్రతిరోజూ ప్రజా సమస్యల అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర-విజయవాడ: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారానే కాకుండా జిల్లా మండల స్థాయిలో ప్రతి రోజు గ్రీవెన్స్ ద్వారా ప్రజా సమస్యల అర్జీలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా . జి. సృజన అన్నారు. నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా , మండల స్థాయి అధికారులతో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్, శానిటేషన్, త్రాగునీరు, సీజనల్ వ్యాధుల పై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందస్తు అనుమతి లేకుండా జిల్లా స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు ప్రధాన కార్యాలయం విడచి వెళ్లరాదన్నారు. సెలవు రోజుల్లో కూడా తప్పనిసరి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ ద్వారా ప్రజల నుండి స్వీకరించే అర్జీలకు సరైన ఎండార్స్ మెంట్ ఉండాలన్నారు. ప్రతి రోజు జిల్లా మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించేలా సిస్టమ్, ప్రింటర్, బ్యానర్ ఏర్పాటు చేసేలా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖలకు చెందిన ఫైల్స్ ఈ ఆఫీస్ ద్వారానే నిర్వహణ జరుగుతుందని ఫిజికల్‌గా ఫైల్స్ ను పరిష్కరించడం జరగదన్నారు. వర్షాలు కురుస్తున్నందున కాల్వ గట్ల పటిష్టతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని వాగులు పొంగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించేలా పంచాయితీరాజ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మంగళవారం శానిటేషన్ పై సమీక్షిస్తానన్నారు. కలెక్టరేట్‌లో ప్రాజెక్ట్ మోనిటరింగ్ యూనిట్ (పీఎంయూ) ఏర్పాటు చేసి శాఖల వారిగా అర్జీల పరిష్కారం పెండింగ్ ఫైల్స్, న్యాయస్థాన వివాదాలు, తదితర కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జి. సృజన అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డా.పి. సంపత్ కుమార్, డీఆర్వో వి. శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, డీఆర్డీఏ పీడి కె. శ్రీనివాసరావు, డీఈవో వెంకట సుబ్బారావు, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉమా మహేశ్వరరావు, ఐసీడీఎస్ పిడి జి. ఉమాదేవి, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి కె. అనురాధ, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి: ఎమ్మెల్యే.

విశాలాంధ్ర- నందిగామ: వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపును ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా గుర్తించాలని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేసారు. సోమవారం నందిగామ కాకానీ నగర్ కార్యాలయంలో "ఇంకుడు గుంతలకు ప్రాధాన్యత ఇవ్వండి భావితరాలకు నీరు అందించండి" అను నినాదంతో ఎన్టీఆర్ జిల్లా పర్యావరణ పరిరక్షణ సమితి ముద్రించిన కరపత్రాల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ,వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు నందిగామ పట్టణంలో ఇంకుడు గుంతలను ఉద్యమస్ఫూర్తితో ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రతి ఇళ్లు, అపార్ట్ మెంట్స్, కార్యాలయాలు, పరిశ్రమ ఆవరణలో వీటిని ఏర్పాటు చేయాలని సూచించారు. లేని పక్షంలో తదనుగుణంగా శాఖపరమైన చర్యలుంటాయని సూచించారు. సొంత ఇల్లు ఉన్నప్పటికీ కేవలం కాలకృత్యాలు తీర్చుకోవడానికి మరియు స్నానం చేయడం కోసం ఇతర ప్రాంతాల్లో అద్దెకి తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని, ఇటువంటి పరిస్తుతులలో ఇంకుడు గుంత ఇంట్లో ఉండవలసిన అవసరం ఎంతో ఉందని,దీనికి అయ్యే ఖర్చు చాలా తక్కువని, నో వాటర్ నో ఫ్యూచర్ వాటర్ లేకుండా మనిషి గంట కూడా గడపలే దని, మన కోసం మన పిల్లల కోసం వాటర్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ఎన్టీఆర్ అమరావతి పరిరక్షణ సమితి అధ్యక్షు లు రామిరెడ్డి శ్రీధర్ అన్నారు. అమరావతి పరిరక్షణ సమితి ఆధ్వర్యం లో ముద్రించిన పదివేల కరపత్రాలను అందరికీ అందజేసారు. ప్రతి ఇంటికీ వీటిని సిబ్బందితో అందజే యనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ హేమామాలినీ, ఎఈ శ్రీనివాస్, కాకతీయ అపోలో సంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్, ఆసరా ఫౌండేషన్ అధినేత వాసిరెడ్డి వంశీ, పట్టణ టీడీపీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధిలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణ జరిపించాలని వినతి

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : రాష్ట్ర క్రీడ శాఖ మంత్రి ఏం.రాంప్రసాద్ రెడ్డిని, ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్(115/2010) కార్యదర్శి పద్మజా బాల కలిసి కబడ్డీ అసోసియేషన్ లో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు గత ఐదు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, అనంతపురం రిజిస్ట్రేషన్ ఆఫీస్ సిబ్బంది 115/2010 నెంబర్ తో ఉన్న ఆంధ్రకబడ్డీ అసోసియేషన్ లో వ్యక్తుల పేర్లు మార్చి, హైకోర్టు ఆదేశాలను వక్రీకరించి రిజిష్టార్ ను సైతం తప్పుదారి పట్టించి అసోసియేషన్ను రిజిస్టర్ చేసారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా క్రీడాకారులు జరిగిన అన్యాయాల సైతం సవివరంగా వినతిపత్రం ద్వారా అందజేశామన్నారు. ఈ విషయంపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి సానుకూలంగా స్పందించారని సంబంధిత శాఖ అయిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్(శాప్) అధికారులను ఈ విషయంపై సమగ్రమైన విచారణ జరిపి వారం రోజుల్లోపు రిపోర్టుని అందచేయాలని అధికారులను ఆదేశించారని పద్మజాబాల తెలియజేశారు.

కెనరా రోబెకో బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు రెండవ పురాతన అసెట్ మేనేజర్ కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్, మార్కెట్లు బాగా పనిచేసినప్పుడు ఆల్ఫాను ఉత్పత్తి చేయడానికి, ప్రతికూల పరిస్థితులలో నష్టాలను తగ్గించడానికి ఉద్దేశించిన ఓపెన్-ఎండెడ్ డైనమిక్ అసెట్ అలోకేషన్ ఫండ్ అయిన కెనరా రోబెకో బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ ఎన్ఎఫ్ఓ ఈ నెల 12న తెరవబడి, 26వ తేదీన మూసివేయబడుతుంది. ఈక్విటీల్లో 65 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఫండ్ యొక్క స్థూల కేటాయింపు ఉంటుంది.

సమస్యలు పరిష్కరించాలని సీపీఐ వినతి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ ప్రకాష్ రావును వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబులు సోమవారం కలిసి మంగళగిరి పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో గ్రామ ప్రజలకు వాహనదారులకు అసౌకర్యంగా ఉన్న రోడ్డును ప్రజల సౌకర్యార్థం రోడ్డుగా నిర్మాణం చేపట్టా లని వినతి పత్రాన్ని అందజేశారు. తాతా శ్రీనివాసరావు ఇంటి నుంచి దళితవాడ ఆర్సీఎం చర్చి వరకు గల రోడ్డు గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా బురదమయమై వర్షపు నీరు జల మలమై రోడ్డుపై గుంటలమయమై వర్షపు నీరు నిల్వ ఉండి ప్రయాణికులు, వాహన దారులు, వృద్ధులు కింద పడిగాయాలపాలై తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు. అడిషనల్ కమిషనర్ పరిశీలించి మురుగునీరు నిల్వ లేకుండా పారుదల అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చారు. అర్జీ ఇచ్చిన వారిలో గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మ నాగేశ్వర రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుర్రంకొండ సత్యానందం, పంతగాని మరియదాసు, పి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.